# కర్నూలు । నంద్యాల వార్త

19 అక్టోబర్ 2025 ఆదివారం పేజీలు 4


## తైక్వాండోలో క్రీడాకారులు రాణించాలి.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్




**కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని ఏ.క్యాంపు సమీపంలోని శిక్షణ కేంద్రంలో తైక్వాండో కోచ్ జి.షబ్బీర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు మంత్రి టీజీ భరత్ బెల్ట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాల్లో వేలు, లక్షల్లో కోచింగ్ కోసం డబ్బులు తీసుకుంటారన్నారు. మనకు తక్కువ ఖర్చుకే ఇలాంటి క్రీడల్లో శిక్షణ లభిస్తుందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. క్రీడాకారులు కూడా బెల్ట్స్ సాధించామని అంతటితో ఆగిపోకుండా మరింత కష్టపడాలన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల కోటాలో కూడా అవకాశాలు దక్కుతాయన్నారు. ప్రతి ఒక్కరికీ జీవితంలో వ్యాయామం ఎంతో అవసరమన్నారు. పుస్తకాలతోనే కుస్తీ పట్టకుండా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఇక ఇటీవలె ప్రధాని నరేంద్ర మోడీ గారు కర్నూలు పర్యటనకు వచ్చి కర్నూలు పేరును దేశ, ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా చేశారన్నారు. రానున్న రోజుల్లో కర్నూలుకు భారీగా పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. యువతకు ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ షబ్బీర్, కార్పొరేటర్ కైప పద్మలతా రెడ్డి, నాయకులు చంద్రమోహన్, వినోద్ చౌదరి, శేఖర్, ప్రమోద్, రామకృష్ణ, అనిల్, మల్లికార్జున గౌడ్, వెంకటేష్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, కార్డియాలజిస్టు ఇందుప్రకాశ్, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కృష్ణ, సీపీఐ నాయకులు రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబీ వలలో..
## ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి..!

- రూ.13 వేలు లంచం పుచ్చుకుంటూ అడ్డంగా..
- బిల్లు ఫైల్ క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్
- వలపన్ని ఏఈని పట్టుకున్న ఏసిబీ అధికారులు

**పత్తికొండ,అక్టోబరు 18,ప్రభాతవార్త:**
పత్తికొండలోని పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ కారా ్యల యంలో లంచం తీసుకుంటు ఆర్‌ఢబ్ల్యూఎస్ ఏఈ రెడ్ హ్యాండెడ్‌గా ఏసిబీ అధికారులకు అడ్డంగా దొరికి పోయాడు. బిల్లు క్లియరెన్స్‌కు లంచం డిమాండ్ చేసిన గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆర్‌ఢబ్ల్యూఎస్ ఏఈ ఏసిబీ వలలో అడ్డంగా బుక్ అయ్యారు. తుగ్గలి గ్రామానికి చెందిన ఎంపిటిసీ రాజు ఎస్సీ కాలనీలోకి గ్రావెల్ రోడ్డు బిల్లుల ఫైల్ క్లియర్ చేసేందుకు ఆర్‌ఢబ్ల్యూఎస్ ఏఈ నరేష్ రూ.13 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేను తగ్గించమని వేడుకున్న సరేమిరా అంటూ డబ్బులు ఇస్తేనే బిల్లు చేస్తానని ఏఈ తేల్చి చెప్పడంతో ఎంపిటిసి ఏసిబీని ఆశ్రయించాడు. వెంటనే రంగంలోకి దిగిన ఏసిబీ డియస్పీ సోమన్న బృందం పకడ్బంధి ప్రణాళికతో శనివారం ఎంపిటిసి రాజుకు రసాయనాలు పూసిన నోట్లను ఇచ్చి ఏఈకి ఇవ్వాలని తెలిపారు. రాజు ఏఈకి డబ్బులు అందజేసిన వెంటనే ఏసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని నోట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఏసిబీ దాడులలో అధికారి పట్టుబడిన విషయం తెలియడంతో అవినీతి అధికారులు ఉలిక్కిపడ్డారు. ఏవరైన లంచం డిమాండ్ చేస్తే ఏసిబీని ఆశ్రయించవచ్చునని డియస్పీ కృష్ణారెడ్డి తెలిపారు.



# ఆడపిల్లలకు.. విద్యా హక్కు..!

### పౌష్టికాహారం అందించాలి: కలెక్టర్ డా. ఏ. సిరి




**కర్నూలు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**
ఆడపిల్లలకు చదువుకునే హక్కు ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అన్నారు. శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ, "జిల్లాలో అక్షరాస్యత రేటు 56 శాతమే ఉంది. ప్రతి కుటుంబం, ప్రతి విద్యాసంస్థ ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యత ఇస్తేనే అది 100 శాతం చేరుతుంది" అన్నారు. ఆడపిల్ల పుట్టడం భారం కాదని, ఆమె చదివితే కుటుంబం మాత్రమే కాదు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తన చిన్ననాటి స్నేహితురాలు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి విజయవంతంగా ఎదిగిన ఉదాహరణను ప్రస్తావిస్తూ "ఆడపిల్లలకు చదువుకునే అవకాశం ఇవ్వడం తల్లిదండ్రుల గొప్ప పెట్టుబడి" అని తెలిపారు. "నేను ఈరోజు కలెక్టర్‌గా ఉన్నానంటే దానికి కారణం నా తల్లి ప్రోత్సాహమే" అని ఆమె పేర్కొన్నారు. ఆడపిల్లల ఆరోగ్యం, పౌష్టికాహారంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇళ్లలో ఆడపిల్ల, మగపిల్ల అనే తేడా చూపకూడదని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం యూనిఫాంలు, షూస్, బ్యాగులు, పౌష్టికాహార భోజనం అందిస్తున్నదని తెలిపారు. "తల్లికి వందనం", "విద్యా లక్ష్మీ" పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. అమ్మాయిల రక్షణ కోసం ప్రభుత్వం "స్త్రీశక్తి" యాప్‌ ప్రారంభించిందని తెలిపారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ డా. ఏ. సిరి, ఎమ్మెల్యే గౌరు చరిత చిన్నారులు ప్రదర్శించిన నృత్య, నాటికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, డీఎంహెచ్వో డా. శాంతికళా, సిపిఓ భారతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ జుబేదాబేగం, సెక్సువల్ హరాస్మెంట్ కమిటీ చైర్‌పర్సన్ మాధవి శ్యామల, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## ప్రధానమంత్రి పర్యటన విజయవంతం

: అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్
: ఒకరి మృతి బాధాకరం : జిల్లా కలెక్టర్

**కర్నూలు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**
జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయ వంతంగా నిర్వహించినందుకు అధికారులు కృషి చేసిన తీరు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేశారని, ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఏర్పాట్లను ప్రశంసించారని తెలిపారు. సీపీఓ రూపొందించిన ప్రెజెంటేషన్లు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, హౌసింగ్, ఇరిగేషన్, హంద్రీనీవా విభాగాల అధి కారులు, ఆర్టీసీ అధికారులు, డీఆర్వో, డిపివో, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఐ అండ్ పి ఆర్ విభాగం, లైజన్ ఆఫీసర్లు అందరూ సమన్వయంతో పని చేశారని కలెక్టర్ అభినందించారు. పర్యటన కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ వీర పాండియన్ సమర్థ మార్గదర్శకత్వం వహించారని ఆమె పేర్కొన్నారు. పర్యటన సందర్భంగా ఒక అబ్బాయి మరణించడం అత్యంత బాధాకరమని, ఈ దురదృష్టకర ఘటన జరగకూడదని కలెక్టర్ డా. ఏ. సిరి విచారం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## చిన్నపాటి.. వర్షానికే..!

: చెరువులను తలపిస్తున్న ఆత్మకూరు పురపాలక సంఘం
: కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేసినా.. ప్రజా సమస్యలు తీర్చరు
: కూటమి ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్న అధికార యంత్రాంగం



**ఆత్మకూరు అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
ఎన్నో సంవత్సరాల నుంచి ఆత్మకూరు పట్టణాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అధికారులు ఎంతో గొప్పగా ఉపన్యాసాలు చెబుతూనే ఉంటారు కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేసిన ఈ సమస్య తీరడం లేదు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో చిన్నపాటి వర్షానికే కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై చెరువులను తలపించే విధంగా వర్షపు నీరు ఉండడంతో పట్టణ ప్రజలు వాహనా దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కూటమి ప్రభుత్వం ఆశయానికి పురపాలక సంఘం అధికారులు తూట్లు పొడుస్తున్నారా రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మున్సిపాలిటీ స్థలాలు రోడ్లపై ముందుకు రావడం ఆక్రమాలు జరగడం తో వర్షపు నీరు రోడ్లపైనే దర్శనమిస్తుంది ఆత్మకూరు పట్టణంలో జాతీయ రహదారి చాయ్ బకెట్ నుంచి మార్కెట్ యార్డు గౌడు సెంటర్ పోలీస్ స్టేషన్ ముందర రఘునాథ్ సెంటర్ నంద్యాల టర్నింగు తోపాటు పురవీధుల్లో రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు చిన్నపాటి వర్షాలకి చెరువులను తలపించే విధంగా వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తున్న మున్సిపాలిటీ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ సర్కిల్ వెనక భాగంలో రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో కళాశాలలకు పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తో పాటు ఆర్టీసీ బస్సులు ఆటోలు సైకిళ్ల ద్విచక్ర వాహనదారులు వర్షపు నీటిలోనే తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి ఈ రహదారిపై మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాల్సిన సిబ్బంది కూడా ఇబ్బందుల పాలు అవుతున్నారు అభివృద్ధి చేస్తామని గొప్పగా చెప్పుకుంటున్న అధికార యంత్రాంగం ఆశయం కాగితాలలోనే మున్సిపల్ నిధిలోమున్సిపల్ నిధుల లెక్కలు కనిపిస్తున్నాయి తప్ప 24 వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలపై స్పందించే నాధుడే కరువయ్యారని చెప్పవచ్చు వర్షం పడే ప్రతిసారి పట్టణంలో ప్రధాన రహదారులు చిన్నపాటి చెరువుల్లాగా దర్శనం ఇస్తున్నాయి రాష్ట్రంలో 2012 సంవత్సరంలో ఆత్మకూరు మున్సిపాలిటీగా నామకరణం చేసుకున్నది ఇతర మున్సిపాలిటీలు పురపాలక సంఘాలు ఎంతో అభివృద్ధి చెంది పట్టణాలకు మహానగరాలకు దీటుగా ఉన్న పురపాలక సంఘాలు ఎన్నో ఉన్నాయి చుట్టూ నల్లమల అడవులు ఈ పురపాలక సంఘాన్ని అభివృద్ధి చేసేందుకు నిధుల కొరత ఉందా..!? లేక అధికారుల నిర్లక్ష్యమా అనే విషయం తెలియాల్సి ఉంది ఏది ఏమైనాప్పటికీ ఆత్మకూరు పురపాలక సంఘంలో రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీటిని డ్రైనేజీ కాలువలతో బయటికి పంపిస్తారా లేక వర్షం పడిన ప్రతిసారి చెరువుల తలపించే వర్షపు నీటిలోనే ప్రజలు పడే ఇబ్బందులు అలాగే చూస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం...!



## ఫోటో క్లిక్.. ప్రోగ్రాం క్లోస్..!

- స్వర్ణ అంధ్ర- స్వచ్ఛ అంధ్ర అధికారులకు మాత్రమే

**వెలుగోడు,అక్టోబరు18,ప్రభాతవార్త**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణ అంధ్ర-స్వచ్ఛ అంధ్రతో గ్రామాలలోని ప్రజలను సమన్వయం చేసుకొని వాయు కాలుష్య నివారణ, పారిశుద్యాన్ని నిర్మూలించి స్వర్ణ అంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయడానికి శ్రీకారం చుట్టిన కార్యక్రమం. కాని వెలుగోడు పట్టణంలోని గ్రామపంచాయితీ పరిసరాలలో శనివారం అలా అధికారులు, సిబ్బంది వచ్చారు ఫోటోకు క్లిక్ మనిపించి నాలుగు అడుగులు సిబ్బంది కలిసి ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేసి ప్రోగ్రాం క్లోస్ చేశారు. ఇది ఇలా ఉండగా గ్రామపంచాయితీకి కూతవేటు దూరం పాత తహసీల్దారు కార్యాలయం, గ్రామచావిడి ఉండకంలోకి లేకపోయిన దాని కాంపౌండ్‌లో సుమారు ఒక ట్రాక్టర్ వాటర్ ప్యాకెట్స్, చెత్త పెరిగిపోయి దుర్వాసన వస్తూ, దోమలకు నిలయంగా మారడంతో దాని చుట్టుపక్కల కుటుంబాలకు ఎంతో ఇబ్బంది పడుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. అలాగే స్థానికి ఉర్థూ పాఠశాల వద్ద, లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఎదురుగా ఇదే పరిస్థితి ఉంది. ఈ కార్యక్రమానికి ప్రజలోకి తీసుకెళ్ళి వారిని అవగాహన కల్పించి దానిని అచరించే విధంగా చేయాలని జిల్లా ఉన్నతాధికారులు సూచనలు ఇస్తున్న కేవలం మూడవ శనివారం అధికారులు, సిబ్బంది మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొనడాన్ని ప్రజలు విడ్డూరంగా చూడడం, చర్చించుకోవడం తప్పితే అధికారులు ప్రజలను భాగ్యసా ్వములు చేయడంలో విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైన కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి భావి తరాలకు ఉజ్వల భవిష్యత్తు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య..!

**ఎమ్మిగనూరు క్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**



అప్పుల భారం ఓ కుటుంబాన్ని చిదిమేసింది. రైతన్న కంట కన్నీరు ఆగడం లేదు..ఎక్కడో ఒకచోట ఏదో ఒక రైతు కుటుంబం ఆత్మహత్య చేసుకుంటూనే ఉంటుంది. వేసిన పంటకు గిట్టుబాటు లేక, చేసిన కష్టం తీరక, అప్పుల బాధతో అశువులు బాస్తున్నారు. అలాంటి సంఘటన ఇప్పుడు ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీలో జరిగిందీ విషాదం. రెండు ఎకరాలు కౌలుకు తీసుకున్న రైతు గత కొన్ని ఏళ్లుగా వివిధ రకాల పంటలు సాగు చేశాడు. అయితే అప్పుల బాధ తాళలేక ఇంట్లో ఉరివేసుకుని రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ హృదయ విధాకరమైన సంఘటన ఆ గ్రామంలో విషాదఛాయలను నింపింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీకి చెందిన కురువ రాఘవేంద్ర (42) అనే రైతు సుమారు రెండు ఎకరాల్లో ఉల్లి, మిరప పంటను సాగు చేశాడు. పంట కోతకు వచ్చే సరికి అకాల వర్షాలు, మరో పక్క ఉల్లికి గిట్టుబాటు ధర రాక పంట సాగుకోసం తెచ్చిన అప్పులు, వాటికి వడ్డీలు పెరగడంతో రైతు రాఘవేం ద్ర మానసికంగా కుంగిపోయి, ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఏది ఏమైనా రైతు కష్టం తీరనిది..ప్రతి ఒక్క రైతు ఎంతో కష్టపడి పంటను పండిస్తాడు.కానీ దిగుబడి వచ్చే సమయానికి రేటు లేకపోవడంతో, రేటు ఉన్న సమయంలో దిగుబడి లేకపోవడంతో రైతు కంట కన్నీరు మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వం స్పందించి మృతి చెందిన కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## పేద విద్యార్థుల ఆశలను తుంగలో తొక్కిన.. కూటమి ప్రభుత్వం

- ఎల్లార్తి షాషావలి-షేక్షావలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే



**హొళగుంద, అక్టోబరు18, ప్రభాతవార్త;**
డాక్టర్ కావాలన్న పేద విద్యార్థుల ఆశలను కూటమి ప్రభుత్వం తుంగలోకి తొక్కిందని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో శ్రీ షేక్షావలి-షాషావలి దర్గాలో వైకాపా నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ఫాతేహాల్ నిర్వహించారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఎల్లార్తి గ్రామంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం, రచ్చబండ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. కోటి సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 16 నెలల పాలనలో మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేసి పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా చేస్తుందన్నారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. పేద విద్యార్థులు పెద్ద పెద్ద చదువులు చదువుకోవాలన్న ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. వైద్య విద్య అందరికీ చేరువగా అందుబాటులో ఉండాలని 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేశాడన్నారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దర్గప్ప, గిరి, నాయక్, మౌనేష్, కోగిలతోట శేషప్ప, గోవిందు, లక్ష్మన్న, లింగంపల్లి శంభు, అమరేష్, లింగంపల్లి మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయం జరిగితే ఐకమత్యంతో పోరాడుదాం : శిల్పా



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు18, ప్రభాతవార్త**
ఎక్కడైన అన్యాయం జరిగితే చెప్పండి ఐకమత్యంతో పోరాడుదాం అని మాజీ ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారంనాడు సుండిపెంట రెడ్ల కల్యాణ మండపంలో వైసిపి నాయకులతో,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.శ్రీశైలం మండలంలో గ్రామ కమీటి నాయకులను ప్రకటించారు. సుండిపెంట గ్రామ కమీటి అధ్యక్షులుగా బూదాల దానియేలు,శ్రీశైలం గ్రామ కమీటి అధ్యక్షులుగా పుల్లయ్యను ప్రకటించారు.ఈ సందర ్భంగా శిల్పాచక్రపాణిరెడ్డి మాట్లాడుతూ బుడ్డారాజశేఖర్ రెడ్డి అనవసరంగా గ్రామాల్లో చిచ్చుపెట్టడం సరికాదని అన్నారు.శ్రీశైలంలో వస్సూళ్ల పర్వం చేస్తు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డాడు.నాపై తప్పుడు కేసులు పెట్టితే భయపడతానా ఏమి తమాషాగా ఉందా అని వ్యాక్యనించారు.నియేజకవర్గంలో నీ పాలన ప్రజలు గమనిస్తున్నారు నీకు బుద్ధి చేప్పేరోజులు దగ్గరపడ్డాయని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియేజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ శిల్పా భువనేశ్వర్‌రెడి ్డ,స్దానిక నాయకులు వట్టి వెంకటరెడ్డి, భరత్‌రెడ్డి, రజాక్, శోభన్‌బాబు తదితరులు పాల్గోన్నారు.

## పర్యావరణ పరిరక్షణం కోసం.. ముందుకురావాలి

**నంద్యాల, అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి**
సచ్చమై న గాలి, అరోగ్యమైన జీవనము లక్ష్యంగా అందరూ పని చేయడాని అందుకు ముందుకు రావాలని రాష్ట్ర న్యాయ ముస్లీం మైనార్టిసంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ పిలుపు నిచ్చారు. శనవారము స్వచ్ఛ గాలి అరోగ్యమైన జీవనము అనే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్ని మొక్కలు నాటారు. ప్రతి మూడవ శనివారము రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛఅంద్రా స్వర్ణాంద్రా కార్యక్రము చేస్తున్న అందులో బాగంగ జిల్లా కేంద్రములో ఏర్పాట్లు చేసిన ఈకార్యక్రమానికి మంత్రి ఫరూక్ హాజరై మొక్కలు నాటారు. ఈసందరన్బముగా అయన మాట్లాడుతూ క్లీన్ ఎయిర్ ఎపి గ్రీన్ ఏపి నినాదముతో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ వాయు కాలుష్యనియంత్రణపై అవగామణ కల్పించడము జరుగుతుందని చెప్పారు. అరోగ్యకరమైన సమాజము కోసంతీసుకోవలసిన చర్యలను వివరిస్తూ పట్టణంలో పచ్చదనము పెంచాలని మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. స్వచ్ఛమైన గాలి, అరోగ్యానికి వరం అనే సందేశానిన్న ప్రజలోకి తీసుకుని వెళ్లడము ద్వారాఅందరూ అరోగ్యకరమైస వాతావరణములో జీవించేలా చూడాలన్నారు.



# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రాతో పట్టణం పరిశుభ్రం..!

: ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా




**ఆత్మకూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర తో పరిశుభ్రంగా ఉంచాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పెద్ద ఎత్తున చేపడుతుందని ఆత్మకూరు పురపాలక సంఘం చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా తెలిపారు శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో కలిసి మున్సిపల్ అధికారులు పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బందితో కలిసి మున్సిపల్ కార్యాలయం నుంచి పాత బస్టాండు గౌడు సెంటర్ మీదిగా ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణంలో పుర రోడ్లు డ్రైనేజీ కాలువలు ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా మున్సిపల్ అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని వివరించారు. పట్టణంలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమ్నమలో మేనేజర్ ఇంచార్జ్ కమిషనర్ రవికుమార్ ,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఓబులేసు మున్సిపల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అరికెరలో మంచినీటి సమస్య పరిష్కారించాలి



**ఆలూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అరికెర గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కారించాలని సిపిఎం డిమాండ్ చేశారు. పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం అరికెరలో ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. దీంతో తమ గ్రామంలో గత 10 రోజులుగా గ్రామంలో నీటి సమస్య ఉందని స్తానికులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కార్యదర్శి పి.హానుమంతు, సీనియర్ నాయకులు కేపి నారాయణస్వామి మాట్లాడుతు మంచి నీటి సమస్యను అధికారులు పట్టించుకోక పోవడంపై వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తు వినతి పత్రం అందజేశారు. 10 ఏళ్ళుగా బోరింగులు రిపేరి చేయలేదని, గ్రామంలో పనులు లేక దూరప్రాంతాలకు వలసపోతున్నారని, వెంటనే ఇక్కడ ఉపాధి పనులు చేపట్టాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న వైయస్సార్ ఇండ్ల బిల్లులు విడుదల చేయాలని వారు తెలిపారు. సిపిఎం నాయకులు విటల్, ఈరన్న, పరమేష్, వీరేష్ స్తానికులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పై దాడి అధికారం మదానికి నిదర్శనం

**తుగ్గలి, అక్టోబరు 18, ప్రభాతవార్త :**



మాజీ ఎమ్మెల్యే పత్తికొండ వైకాపా నియోజకవర్గం ఇన్‌చార్జ్ కంగాటి శ్రీదేవమ్మ వాహానాలపై దాడి అధికార మధానికి నిదర్శనం అని వైకాపా జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నాగేష్, జడ్పీటిసి పులికొండనాయక్, ఐటి వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి గౌరవ సలహాదారులుశభాష్‌పురం హానుమంతు, పార్టీ మండల అధ్యక్షుడు అట్లా గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలోని చంద్రశేఖర్‌రెడ్డి స్వగృహాం నందు మాజీ ఎమ్మెల్యే పై దాడిని ఖండిస్తూ విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహాన్‌రెడ్డి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పోలీసుల అనుమతితో క్రిష్ణగిరి మండలం అలంకొండ, కోవెలకొండ గ్రామాలలో కోటి సంతకాల కార్యక్రమాన్ని ముగించుకొని చిట్యాల గ్రామంలో ఐసిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు నక్క నాగరాజు అతని అనుచరులు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, ఎంపిపి వెంకట్రామిరెడ్డి వాహానాలపై రాళ్ళతో దాడి చేయడం జరిగిందని వారు తీవ్రంగా మండిపడ్డారు. అయితే ఈ దాడిలో ఎంపిపి వెంక ట్రామిరెడ్డి కారు అదాద్లను ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. ఈ దాడి అధికార మదానికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. టిఎండి హుస్సేన్, రాతన మోహాన్‌రెడ్డి, వైస్ ఎంపిపి మల్లికార్జున, ఎంపిటిసి ఎర్ర నాగప్ప, మాజీ జడ్పీటిసి నారాయణ నాయక్, నునుసరాల సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కో-ఆప్సన్‌మెంబరు చాంద్‌బాషా, మారెళ్ళ సుధాకర్‌రెడ్డి, లింగన్న, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి,మాజీ డైరెక్టర్ ముక్కెళ్ళ గిడ్డయ్య, బూత్ కమిటీ మెంబరు రామలింగాయపల్లె హానుమంత్‌రెడ్డి, చెన్నంపల్లి సుంకన్న, పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడుతున్న బీఈడి కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



**నందికొట్కూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త :** పట్టణంలో ఉన్న శ్రీసాయి బీఈడి కాలేజ్, శ్రీసాయిబాబా బీఈడి, మదీన బీఈడి, హాజీ కరీం బీఈడి కళాశాలల యాజమాన్యం అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు.. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు రాయలసీమ యూనివర్శిటి అనుభంధ నందికొట్కూరులో ఉన్న బీఈడి కళాశాలలలో నిభంధనలను ఉల్లంఘిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆంధ్ర విద్యార్థులను వివిధ కారణాలు చూపుతు సీట్లు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారితో లక్షలు వసూలు చేస్తు సీట్లు కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన యూనివర్శిటి అధికారులు స్పంధించి జరగుతున్న అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేసి కళాశాలలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆంధోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.సంఘం నాయకులు రాఘవేంద్ర, శేఖర్, రాజా పాల్గొన్నారు.

## టపాసులు అక్రమంగా నిల్వ ఉంచితే చర్యలు

– వెల్దుర్తి ఎస్సై జి.అశోక్



**వెల్దుర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా టపాసులు నిల్వఉంచిన, విక్ర యించినా అటువంటి వారిపై ప్రేలుడు పదార్థాల చట్టం,ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ తెలిపారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ టపాసులు విక్రయాలు జరిగే ప్రాంతాల్లో పలు జాగ్రత్తలు,సూచనలు పాటించాలన్నారు. ప్రమాదా లకు తావు లేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిసూ_ విక్రయించాలని విక్రయదారులకు తెలియజేయాలన్నారు.చట్టం సూచించిన నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు.ే కటాయించిన ప్రదేశాలలోఏ దుకాణాలు ఏర్పాటుచేసుకొని టపాసుల విక్రయాలు చేయాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టనాపెల విక్రయ దుకాణాల్లో సిద్దంగా ఉంచుకో వాలన్నారు. చిన్నపిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్సులు కల్గిన దుకాణ దారులు మాత్రమే బాణసంచా విక్రయాలు జరపాలన్నారు.అగ్నిమాపక వాహనాన్ని, అంబులెన్సను ఏర్పాటుచేసుకోవాలన్నారు.మండల ప్రజలు దీపావళి పండుగను ఆనందంగా జరుపు కోవాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే ఎస్సై నెంబర్ 9121101118కు లేదా 112,100కు డయల్ చేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

– ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ



**ఆదోనిలీగల్, అక్టోబరు18, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని సబ్‌జైలును శనివారం ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ తనిఖీ చేశారు. ఖైదీల వివరాలు, రికార్డులను పరిశీలించారు. జడ్జి మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. అలాగే ఖైదీలతో మాట్లాడడానికి వచ్చే వారికి కల్పించిన మాట్లాడే సదుపాయాన్ని ఆమె పరిశీలించారు. జైలులోని వంట గదులను, జైలు గదులను కూడా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశరు. ప్రత్యేక కారాగా సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్, జైలు విజిటింగ్ న్యాయవాది ఆనంద్, జైలు అధికారులు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

– కేసు నమోదు చేసిన పోలీసులు

**మంత్రాలయం, అక్టోబరు18, ప్రభాతవార్త;**



నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్ శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరు.. మంత్రాలయంకు చెందిన బంగి రామాంజినేయులు(43) అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాల నుంచి మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఇంట్లో సరిగా ఉండలేడన్నారు. అయితే శుక్రవారం శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం ఎదురుగా ఉన్న ఓ షెడ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. శనివారం పోలీసులకు సమాచారం రావడంతో వివరాలు సేకరించారు. వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## హరిత ఆంధ్రప్రదేశ్ పరిశుభ్రతతో పాటు స్వచ్ఛవాయువుపై అడుగులు




**బనగానపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్తః** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ లలిత అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లడుతూ ప్రభుత్వం కళాశాల కమిషనరేట్ అదేశాల మేరకు ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛ ంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. పరిశుభ్రత, పచ్చదనం స్వచ్ఛ గాలి మన ఆరోగ్యానికి మరియు భవిష్యత్తు తరాలకు అత్యవసరమని పేర్కొన్నారు.ప్రతిఒక్కరు పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనం, గాలి నాణ్యత పరిరక్షణ కోసం కట్టుబడి ఉండాలని ఆమె సూచించారు. విద్యార్థులు హరిత పరిశుభ్రత, స్వచ్ఛ వాయువు ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమంతో క్లీన్ ఎయిర్ అవగాహన వాకాతాన్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి స్వచ్ఛవాయువు కోసం ప్రతిజ్ఞచేశారు. కళాశాల స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కో ఆర్డినేటర్ ఏ కౌసల్యదేవి మాట్లాడుతూ ముఖ్యంగా గాలి, కాలుష్య నియంత్రణలో ప్రతిఒక్కరి పాత్ర గురించి వివరించారు.చెత్తా దహనం వంటి గాలి కాలుష్యకర చర్యలను నివారించాల్సిన అవసరాన్ని ఆమె గుర్తుచేశారు. డా.ఎస్ మహమ్మద్ గౌస్, డా.వసుంధరమ్మ, డా.నీతమ్మ, డా.సుధాకర్‌రెడ్డి, రవికుమార్, ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంబళదిన్నే ఎస్సీ పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించండి..!

: 90 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు !

: ఉపాధ్యాయులను కేటాయించక పోతే పాఠశాల మూత పడే అవకాశం ఉందని ఆందోళన..



**పెద్దకడబూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** మండల పరిధిలో కంబళదిన్నే ఎస్సీ పాఠశాలకు ఉపాధ్యాయులను తక్షణమే కేటాయించి పేద విద్యార్థుల చదువులకు భరోసా కల్పించాలని పిల్లల తల్లిదండ్రులు శనివారం మండల విద్యాధి కారి ఉస్మాన్ బాషా, ఎఓ కౌసల్య ను కలిశారు తమ గ్రామ ఎస్సీ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు దాదాపు 90 విద్యార్థులు విద్యా ను అభ్యసిస్తున్నారని వీరందరికి ఒకే ఉపాధ్యాయుడు ఉన్నాడని పిల్లలు తల్లిదండ్రులు ఎబేలు నాగరాజు జైపాల్ నరసయ్య ఈరన్న తదితరులు విలేకరుల ముందు వాపోయారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ ద్వారా కేటాయించిన ఉపాధ్యాయులను ఒక్కరిని కూడా తమ పాఠశాలకు నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధ్యాయుల కొరత వల్ల పిల్లలు చదువులు మద్యలోనే నిలిచి పోయే అవకాశం ఉందని పరిస్థితిలు ఇలాగే ఉంటే పాఠశాల కూడ మూత పడే అవకాశం ఉందని వారు తెలిపారు ఇప్పటికైనా పేద విద్యార్థుల చదువులను దృష్టి లో ఉంచుకొని తమ పాఠశాల కు కొత్త ఉపాధ్యాయులను తక్షణమే కేటాయించి న్యాయం చేయాలని వారు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు

## ప్రజలు అత్యవసరసేవలకు 108వాహనం ఉపయోగించుకోవాలి

– రీజినల్‌మేనేజర్ పవన్‌కుమార్

**పగిడ్యాల, అక్టోబరు 18, ప్రభాతవార్త :**



ప్రజలు అత్యవసర సేవలకు 108వాహనం (అంబులెన్స్) ఉపయోగించుకోవాలనీ 108 రీజినల్ మేనేజర్ పవన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో శనివారం 108 వాహనం పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రజలు 108 వాహనాన్ని అత్యవసరసేవలకు మాత్రమే వినియోగించుకోవాలి తప్పా చిన్ని సమస్యకు ఉపయోగించుకోరాదన్నారు. వినియోగించుకొన్నట్లైతే అత్యవసరమైన వారికి సేవలు అందించలేమన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. 108వాహనంతో పాటు సిబ్బంది అందుబాటులో వుంటూ వైద్యసేవలను అందించాలనీ టెక్నిషియన్ మల్‌రెడ్డి సురేష్ కుమార్, డ్రైవర్ చంద్రశేఖర్‌కు సూచించారు. సిబ్బందిని అప్రమత్తం చేయడంతో పాటు క్యాల్టీతనిఖీ చేస్తున్నామనీ రీజినల్‌మేనేజర్ పవన్‌కుమార్ తెలిపారు. ఆయన వెంట ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ అఖల్ యాదవ్ పాల్గొన్నారు.

## ఆస్పరి మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి

**ఆస్పరి, అక్టోబరు 18, ప్రభాతవార్త :** మండలంలో అతివృష్టి మరియు అధిక వర్షాల వల్ల రైతులు వేసిన పంటలు అన్ని నాశనము అయ్యాయని, రైతులు పెట్టిన పెట్టుబడులు రావడం లేదని కావున ఆస్పరి మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని రమేష్ అధ్యక్షతన సిపిఐ నాయకులు అడ్డుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేలు ఆర్థిక సహాయం ఇవ్వాలని, అలాగే మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, గ్రామాలలో రహాదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని వారు తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి హానుమంతు, రైతు సంఘం మండల అధ్యక్షడు బడేసాహెబ్, ఆంజనేయ, రామాంజనేయులు, జయరాముడు, ఏఐటియుసి నాయకులు చంద్ర పాల్గొన్నారు.

## సోలార్ యూనిట్లపై అవగాహన సదస్సు

**ఆలూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త :**



పట్టణంలోని స్టేట్ బ్యాంక్ వద్ద సోలార్ యూనిట్లపై అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతు ప్రతి ఇంట్లో సోలార్ వ్యవస్థ అమర్చితే నెలకు 100 యూనిట్ల వరకు విధ్యుత్ ఉచితంగా ఉంటుందని దీని వలన కరెంట్ బిల్లు తగ్గిపోతుందని, సోలార్ ద్వారనా ఉత్పత్తి అయ్యే విధ్యుత్ వేరే విధంగా ఉంటుందని, అధికారుల సూచన మేరకు సోలార్ ఇన్సులేషన్ వలన విధ్యుత్ బిల్లులు ఉక్కువ రావని, సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విధ్యుత్‌ను కూడా వాడుకోవచ్చునని, కర్నూలు ప్రాంతంలో సోలార్ వ్యవస్థలు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. సోలార్ ప్యానళ్ళ ద్వారా పెద్దగా విధ్యుత్ ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వాలు కూడా సబ్సిడీలు ఇస్తున్నాయని కావున ప్రతి ఒక్కరు విధ్యుత్ ఆదా కొరకు సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని వారు తెలిపారు.

## పర్యావరణంపై ర్యాలీ



**దేవనకొండ, అక్టోబరు18, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలో శనివారం పర్యావరణంపై డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి సైకిల్ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, మాజీ సింగిల్‌విండో ప్రెసిడెంట్ అలారుదిన్నె మల్లయ్య, టీడీపీ నాయకులు పల్లెదొడ్డి రాజశేఖర్‌గౌడ్, రాజగోపాల్‌గౌడ్, మండల కూటమి నాయులు ఉచ్చీరప్ప, రామాంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

## 26న రాష్ట్రస్థాయి డ్రాగన్ బోటు ఎంపిక పోటీలు

**కర్నూలు విద్య, అక్టోబర్ 18, ప్రభతవార్తః** ఈనెల 26న గార్గేయపురం సిటి ఫారెస్ట్ చెరువు వద్ద రాష్ట్రస్థాయి డ్రాగన్ బోటు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సంఘం కార్యదర్శి మంచికంటి అవినాష్‌శెట్టి శనివారం తెలిపారు. ఎంపిక పోటీలు సీనియర్ స్త్రీ, పురుషుల విభాగం, అండర్-23 బాల బాలికల విభాగం, పౌర విభాగంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు 26న ఉదయం 7 గంటలకు ప్రారంభిస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు డ్రాగన్ బోటు ఇండియా అండ్ ట్రేడిషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 24 నుంచి 27 వరకు మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరగబోయే 12వ జాతీయస్థాయి డ్రాగన్ బోటు పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు రూ.100లు ప్రవేశ రుసుంతో నేరుగా హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 8143084479 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## నందీశ్వర స్వామికి వారికి పరోక్షసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 18, ప్రభాతవార్త :**



త్రయేదశి ఘడియలు రావడంతో నందీశ్వరస్వామివారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపారు.ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కల్పించబడింది. శనివారంనాడు మొత్తం 36 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేష పూజను జరుపుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, అస్సాం, న్యూడిల్లీ కూడా భక్తులు ఈ విశేష పూజను నిర్వహించుకున్నారు.లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను చేసారు.నందీశ్వరస్వామివారికి శాస్త్రోక్తంగా పంచా మృతాలతోనూ, ఫలోదకాలతోనూ, శుద్ధ జలంతోనూ అబిషేకం నిర్వహించారు. నందీశ్వరస్వామి వారికి అన్నభిషేకం, నూతన వస్త్ర సమర్పణ విశేషపుష్పార్చనలు చేసారు. నానబెట్టిన శనగలను స్వామివారికి సమర్పించడం జరిగింది.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర పోన్ నంబర్లు 8333901351/52/53 లను సంప్రదించవచ్చును.

## ప్రతిఒక్క విద్యార్థి బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలి

– హెచ్‌డబ్ల్యూఓ నాగమద్దయ్య, సిద్దప్ప – సాంఘిక సంక్షేమ వసతి గృహంలో స్వచ్ఛ భారత్..



**ఆదోనిలీగల్, అక్టోబరు18, ప్రభాతవార్త;** ప్రతిఒక్క విద్యార్థి బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలి హెచ్‌డబ్ల్యూఓ నాగమద్దయ్య, సిద్దప్ప అన్నారు. శనివారం ఆదోని పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్ సమీపంలో ఉన్న ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహం వార్డెన్ నాగ మద్దయ్య, నంబర్ వన్ ఎస్సీ బాలుర వసతిగృహ అధికారి సి.సిద్దప్పలు దగ్గరుండి పరిశుభ్రత కారక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో వసతిగృహంలో మరుగుదొడ్లు పరిశుభ్రతతో పాటు పచ్చని చెట్లకు నీరు పోశారు. వారు మాట్లాడుతూ గాలి కాలుష్య నివారణ, వాహానాల కాలుష్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కష్టపడి చదివి బంగారు భవిష్యత్‌ను చేరుకోవాలని సూచించారు. అనంతరం సమీపంలో ఉన్న బాలికల కళాశాల వసతిగృహంలో కూడా హెచ్‌డబ్ల్యూఓ కవిత పరి శుభ్రతకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల ప్రాంగణంలో ఉన్న సమీకృత బాలికల హాస్టల్‌లో కూడా సంబంధిత వార్డెన్ స్వామిదేవి సరస్వతి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు.

## నారాయణ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**ఆదోనిటౌన్, అక్టోబరు18, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం ముందస్తు దీపావళి వేడుకలను పాఠశాల ఏజీఎం రమేష్‌కుమార్ అధ్యక్షతన ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ప్రిన్సిపాల్ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నా యన్నారు. ఈ పండగ ప్రతియేటా అశ్వయుజ అమావాస్య రోజున వస్తుందన్నారు. దీపాల పండగకు ముందురోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశిని దీన్ని నరక చతుర్దశిగా కూడా జరుపుకుంటారని తెలిపారు. అలాగే ఏజీఎం రమేష్‌కుమార్ మాట్లాడుతూ చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండగను జరుపుకుంటారన్నారు. అలాగే విద్యార్థుల భవిష్యత్‌లో కూడా వెలుగులు నిండాలని తెలిపారు. ఆటల పోటీలను నిర్వహించారు. విజయం సాధించిన వారికి బహుమతులను అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల పదోన్నతులపై హర్షం

– సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అధికారులు



**దేవనకొండ, అక్టోబరు 18, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల క్లస్టర్ల వ్యవస్థను రద్దు చేసి కార్యదర్శుల గ్రేడ్‌లను మూడు స్థాయిలుగా గుర్తించి వారికి పదోన్నతులు కల్పించడంపై పంచాయతీ కార్యదర్శుల సంఘం కోశాధికారి శివశంకర్ సింగ్, మండల అధ్యక్షులు రాముడు యాదవ్ శనివారం హర్షం వ్యక్తం చేశారు. సా ్థఇక మండల పరిషత్ కార్యాలయం ముందు రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించడం పట్ల అన్ని లబ్ధి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, జూనియర్ అసిస్టెంట్ హరి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మాజీ ఏమ్మేల్యే

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 18, ప్రభాతవార్త :**



శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను శనివారంనాడు మాజీ ఏమ్మేల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మల్లన్న దర్శనార్థమై శ్రీశైలంకు చేరుకున్నారు. శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండితులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థ ప్రసాదములు అందజేసారు.తదుపరి శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు అందజేసారు.

## గుడికల్ సద్గురు హుసేన్‌పీరాస్వాముల ఆరాధనను విజయవంతం చేయండి

**వెల్దుర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని అల్లిపీరా భజన మందిరంలో నిర్వహించే శ్రీ గుడికల్ సద్గురు హుసేన్ పీరా స్వాముల ఆరాధన మహోత్సవంను విజయవంతం చేయాలని కమిటీ అధ క్షులు యు.కామేశ్వరయ్య భక్తులను కోరారు.ఈ సందర్భంగా శనివారం ఈ కార్యక్రమానికి సంబంధించి ఒక ప్రకటన చేశారు.ఈనెల20న సోమవారం స్వామి వారి గంధ మహోత్సవం,21న మంగళవారం ఆరాధన మహోత్సవం శ్రీ సద్గురు హుసేన్ పీరా స్వాముల అధ్యక్షతన నిర్వహించనున్నామన్నారు.భక్తులు ఈ కార్యక్రమాలకు హాజరై స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలన్నారు.భక్తులందరికి అన్నదానం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ ప్రెసిడెంట్ కోట్రా నారాయణ, ట్రెజరర్ సన్నిధి జ్ఞానేశ్వరయ్య, కమిటీ మేనేజర్ గోట్ల ఓమేంద్రబాబు, ప్రధాన కార్యదర్శులు ఆర్.నేతాజిరెడ్డి, గోట్ల శాంతమ్మ, గోట్ల సర్వేశ్వరయ్య,ఉపకార్యదర్శులు గోట్ల శివ,గురుప్రసాద్ పాల్గొన్నారు.

## మద్దికెరలో శ్రీ భగవాన్ ధన్వంతరి జయంతోత్సవం



**మద్దికెర, అక్టోబరు18, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారంనాడు శ్రీ భగవాన్ ధన్వంతరి జయంతోత్సవం నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించు కున్నారు. మంగళ శేఖర్, డాక్టర్ రామాంజ నేయులు, సోమశేఖర్, డిష్ నాగభూషణం, వీరేంద్ర, ఎర్రిస్వామి, ఓబులేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఎంఆర్‌సి కార్యాలయ వద్ద చెట్టు విరిగి వ్రేలాడుతున్న.. పట్టించుకోని అధికారులు..!



**నందికొట్కూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త :** పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ప్రాంగణంలో పెద్దచెట్టుకొమ్మ విరిగి ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థితి. అదే ప్రాంతంలో ఉర్దుస్కూల్,సంతపేట స్కూల్, భవిత కేంద్రం ఉండడంతో నిత్యం విద్యార్థులు బయట విరగడం, ఆడుకోవడం చేస్తుంటారు.. దాదాపు వారం రోజులుగా చెట్టు కొమ్మ విరిగి ఉన్న దానిపై అధికారులు దృష్టి పెట్టక పోవడం విచారకరమని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఏదైన సంఘటన జరగకముందే అధికారులు స్పంధించి విరిగిన చెట్టును తొలగించి ఎలాంటి సంఘటన చోటు చేసుకోకుండా చూడాలని పలువురు కోరారు.

# పల్లెల్లో పడకేసిన వైద్యం..!

- కొనసాగుతున్న పీహెచ్‌సీ వైద్యుల సమ్మె..
- నిలిచిపోయిన వైద్యసేవలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు..



**హాలహర్వి, అక్టోబరు18, ప్రభాతవార్త;** పల్లెల్లో వైద్యం పడకేసింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండే వైద్యాధికారులు సమ్మెబాట పట్టడంతో ప్రజలకు వైద్యసేవలు దూరమయ్యాయి. తమ సమస్యలు, డిమాండ్లు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని సమ్మె చేస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు అందడం లేదు. కనీసం అత్యవసర వైద్యసేవలు కూడా అందకపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టమని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా తయారయ్యిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**- సెప్టెంబరు 28 నుంచి..**

డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా సెప్టెంబరు 28వ తేదీ నుంచి పీహెచ్‌సీలో వైద్యులు నిరసనబాట పట్టారు. అక్టోబర్ 1 నుంచి పీహెచ్‌సీ వైద్యులు విధులకు దూరమై ఛలో విజయవాడ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈంతో 15 రోజులుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వెలవెలబోతున్నాయి. వైద్య సేవల కోసం వచ్చే రోగులు కూడా వైద్యులు లేరని తెలుసుకుని వచ్చిన దారిలోనే వెనక్కి వెళ్లిపోతున్నారు.

**- రోజుకు వంద ఓపీలు..**

అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే కాలం ఇలాంటి సమయంలో పీహెచ్‌సీల్లో వైద్యులు లేకపోవంతో గ్రామీణ ప్రాంతాల్లోని రోగులు అధికమవుతున్నాయి. హాలహర్వి మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలకేంద్రమైన హాలహర్వి, అర్ధగేరి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. రోజుకు వందకు పైగా ఓపీలు వస్తాయి. ప్రస్తుతం రెగ్యులర్ వైద్యులు లేకపోవడంతో వైద్యసేవలు అందడంలేదని ప్రజలు వాపోతున్నారు.

**- నిలిచిపోయిన 104 సేవలు**

షెడ్యూల్ ప్రకారం గ్రామాలకు వెళ్లి వైద్యసేవలు అందించాల్సిన 104 సేవలు సైతం వైద్యులు లేకపోవడంతో సేవలు నిలిచిపోయాయి. ప్రస్తుతం ఏ గ్రామానికి 104 వాహనాలు వెళ్లకపోవడంతో వాహనాలు ఆసుపత్రిలోనే ఉంటున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు, వికలాంగులు, గర్భిణీలు, చిన్నారులకు వైద్యసేవలు అందక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వైద్యాధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించి పల్లే ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆరోగ్యాలదృష్ట్యా పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలి



**పగిడ్యాల, అక్టోబరు 18, ప్రభాతవార్త :** ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలోవుంచుకుని పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ, ఎంఈఓ పి.సుభాన్ అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో శనివారం స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశభ్రంగావుంచుకోవడం వల్ల ఆరోగ్యంగా వుంటామన్నారు. ఆరోగ్యం వున్నప్పుడు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛదివాస్ అవుతుందన్నారు. ఎంపిడిఓ, ఎంఈఓ ఆధ్వర్యంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు ఎంపిడిఓ కార్యాలయం నుండి మండల విద్యాశాఖాధికారుల కార్యాలయం మీదుగా బస్టాంటు వరకు ర్యాలీ నిర్వహించారు. చెట్లను నాటండి పర్యావరణాన్ని కాపాడండి - కాలుష్యాన్ని నివారించండి ఆరోగ్యాలను కాపాడుకొండి అనీ విద్యార్థులు ప్లేకార్డులు చేతపట్టుకుని నినాధాలు చేశారు. బస్టాండులో అధికారులు సిబ్బంది మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, డిప్యూటీ ఎంపిడిఓ అబుర్ రహీం, ఎపిఓ మద్దిలేటి, ఎపిఎం కళావతి, ఏఓ నాగేంద్రకుమార్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పారిశుద్ధ్యకార్మికులు, టీచర్లు, జెడ్పీపాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ బిజినవేములగా తీర్చిదిద్దుతాము



**కోవెలకుంట్ల, అక్టోబరు 18,ప్రభాతవార్త :** బిజినవేములను స్వచ్ఛ బిజినవేముల గా తీర్చి దిద్దుతామని ఈఓఅర్డి ప్రకాశ్‌నాయుడు అన్నారు. స్వచ్ఛ అంధ్రా స్వర్ణాంధ్రాలో బాగంగా శనివారము మండల పరిదిలోని బిజినవేముల గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భముగా అక్కడ అపరిశుభ్రత ఉండటము వల్ల ఇటీవల గ్రామంలో చికెన్ గున్యా వ్యాదిన జనము పడ్డారని అందుకే అక్కడ అపరిశుభ్రతను నివారించడానికి శనివారము స్వచ్ఛ అంధ్రా స్వర్ణాంత్ర కార్యక్రమము చేపట్టాని గ్రామాన్ని మునుపటి వ్యాదులు లేని గ్రామంగా తీర్చి దిద్దుతామని చెప్పారు.అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి పాఠశాల క్రీడా పోటీలు ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలు రెండు రోజులపాటు కొనసాగనున్నాయి. అక్టోబర్ 22న అండర్-14 బాలురు, బాలికల విభాగంలో హాకీ మరియు బాస్కెట్‌బాల్ పోటీలు జరగనున్నాయి. అక్టోబర్ 23న అండర్-17 బాలురు, బాలికల విభాగంలో వాలీబాల్, అండర్-14 బాలురకు క్రికెట్, అండర్-17 బాలికలకు క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలను కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. శామ్యూల్ పాల్, నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్ధన్ రెడ్డి పర్యవేక్షించనున్నారు. క్రికెట్ పోటీలకు పాల్గొనేవారు తమ కిట్లను సొంతంగా తెచ్చుకోవాలని, అవసరమైతే ఎండిఎం ఫండ్ ద్వారా హెడ్మాస్టర్ సంతకంతో తీసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి ఎల్ ఈ ఏపీ యాప్ ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీలు టి. కృష్ణ, టి. నాగేశ్వరి, నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీలు బి. విశ్వనాథ్, జి. ఆశాజ్యోతి కార్యక్రమ ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నారు.

## గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



**చిప్పగిరి, అక్టోబర్, 18, ప్రభాతవార్త :** గ్రామాలలో నిబంధనలకు వ్యతిరేకంగా, చట్ట విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం చిప్పగిరి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఎస్సై ఏపీ శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రామాలలో మట్కా, పేకాట, బెల్ట్ షాపులు, కర్ణాటక మద్యం, వంటి వాటిని నిర్వహిస్తే తమకు సమాచారం అందజేయాలని మండలంలోని గ్రామాల ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేరు బయటకు తెలియకుండా గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పత్తికొండ డిఎస్పి ఆధ్వర్యంలో నేర నియంత్రణ ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ గ్రామాలలో సోదరుభావంతో కలిసిమెలిసి ప్రశాంత జీవనం కొనసాగించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ బాషా, కానిస్టేబులు షబ్బీర్, శంకర్ పాల్గొన్నారు.

## హోటల్ కార్మికుల సమస్యలపై వినతి..



**కర్నూలు అక్టోబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** నగరంలోని హోటల్ ఎలైట్ రివేరా ఫ్యామిలీ రెస్టారెంట్లో 15 మంది కార్మికులు రోజువారి కూలీగా పని చేస్తున్నారు .గత 6 నెలల నుండి పెండింగ్ లో ఉన్న (3 లక్షల రూపాయలు) జీతాలు ఇప్పించాలని గౌరవ డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీ వెంకటేశ్వర్లు గారికి హోటల్ బేకరీ వంట మాస్టర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో కలిసి లేబర్ కార్యాలయంలో ఏఐటియుసి నగర సెక్రటరీ బి.చంద్రశేఖర్ గారు, హోటల్, బేకరీ, వంట మాస్టర్స్ యూనియన్ సెక్రెటరీ టి. రామాంజనేయులు ,ట్రెజరర్ రంగనాయకులు గారు కార్మికులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏఐటియుసి నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒడిస్సా, బెంగాల్ ,జార్ఖండ్, అస్సాం నుండి వచ్చిన కార్మికులు కర్నూలు నగరంలో ఉన్న హోటల్ ఎలైట్ రివేరా ఫ్యామిలీ రెస్టారెంట్ నందు 15 మంది కార్మికులు పనిచేస్తున్నారు. కానీ యజమాన్యం వారు ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలు ( 3.లక్షల రూపాయలు) ఈరోజు, రేపు ఇస్తామని కుంటి సాకులు చెప్తూ యజమాన్యం ఇంతవరకు కూడా కార్మికులకు జీతాలు ఇవ్వలేదు. కావున కార్మికులు అందరికీ పెండింగ్ లో ఉన్న జీతాలు ఇప్పించవలసిందిగా గౌరవ డిప్యూటీ లేబర్ కమిషనర్ గారిని యూనియన్ నాయకులు కోరడమైనది. అస్సాం, బీహార్, ఒడిశా, జార్ఖండ్ కార్మికులు సుల్తాన్ ,అల్లావుద్దీన్, జైదుల్, అరుణ్ కుమార్, మిరాజుల్, నాగరాజు, మెహతా, సైదుల్ భాష, అన్వర్ హుస్సేన్, జియాబ్ ఉద్దీన్, యాహియా అహ్మద్ పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**పాములపాడు, అక్టోబర్ 18, ప్రభాతవార్తః**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడ రాణించాలని విద్యార్థులకు క్రీడలు క్రమశిక్షణను, ఐక్యతను చాటుతాయని ఆత్మకూరు కాటం ట్రేడర్స్ ప్రొప్రైటర్ కాటం ప్రశాంతరాజు అన్నారు. శనివారం పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్ క్రీడా విద్యార్థిని విద్యార్థులకు క్రీడాదుస్తులను 30 మందికి పంపిణి చేశారు. కాటం ప్రశాంతరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా చదువుల్లో క్రీడల్లో రాణించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎంతో మందికి డబ్బు ఉండి ఉన్నతస్థాయి వాళ్లు ఉంటారు. కానీ క్రీడాకారులకు సహకరించడం, ప్రోత్సాహన్ని అందించడం గొప్పవిషయం అన్నారు. ప్రశాంతరాజు దుస్తులు పంపిణి చేసి ప్రోత్సాహన్ని ఇవ్వడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమవంతు సహకారం మరింత ఉంటుందని ఆయనను అభినందిస్తు ఆయనతో పాటు ఉపాధ్యాయులు కలిసి ప్రశాంతరాజును సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమశేఖర్, దామెరేకుల రవి, శ్రీనివాసులు, రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతతో స్వర్ణాంధ్రా సాధిద్దాం..!



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 18, ప్రభాతవార్త ః** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని స్వచ్ఛతతో స్వర్ణాంధ్ర సాధిద్దామని అహోబిల ఆయుష్ వైద్యులు డాక్టర్ సుభద్రమ్మ అన్నారు. శనివారం స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అహోబిల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఆరోగ్య విద్యా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సుభద్రమ్మ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగ ఉంటే మనం పీల్చేగాలి ద్వారా స్వచ్ఛమైన ఆరోగ్యాన్ని అనుభవించవచ్చని తెలిపారు. అనంతరం డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ భవిష్యత్తులో భావితరాల వారికి స్వచ్ఛమైన ఆరోగ్యం పొందెటట్టు చేయడం మనందరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఇంటిముందున్న మురుగుకాల్వల నుండి దుర్గంధం వాసన రాకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ప్రాణవాయువు పొందడానికి ఇంటి వరండాలో పూలమొక్కలు ఇంటి బయట రెండువైపులా చెట్లునాటి పెంచడం వల్ల స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. స్వచ్ఛమైన ప్రాణవాయువు పీల్చడం వలన ఊపిరితిత్తులు శుభ్రంగా ఉండి ఆరోగ్యంగా ఉండడం వల్ల సమాజంలో ప్రతిఒక్కరు స్వచ్ఛమైన ఆరోగ్యంతో ఉంటారని తద్వారా 2047 స్వచ్ఛంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాలు సాధించడం సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ అఫీసర్ సుగుణ, స్టాఫ్ నర్సు యశోధ, ఫార్మసీ అఫీసర్ వాసవి, ఆరోగ్యకార్యకర్త లక్ష్మీ కళ, సిబ్బంది రమణ పాల్గొన్నారు.

## గుడ్ టచ్.. బ్యాడ్ టచ్.. పై అవేర్నెస్ ప్రొగ్రామ్



**మహానంది, అక్టోబర్ 18, ప్రభాతవార్తః** నంద్యాల శక్తి టీమ్ సిబ్బంది హెడ్ కానిసే ్టబుల్ ప్రసాద్, రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస స్వర్ణలతలు ఏ ఎస్పీ రాజశ్రీ అదేశాల మేరకు నంద్యాల పట్టణంలోని రామనాథ్‌రెడ్డి నగర్ నందు గల శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు విద్యార్తినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై విద్యార్థినులకు అవేర్నెస్ ప్రొగ్రామ్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు ఏదైనా ప్రమాదం ఉంటే 100, 112 కాల్ చేయాలని, గుర్తుతెలియని వ ్యక్తుల నుంచి అప్రమత్తంగా ఉండాలని తెలిపి అక్కడ వుండే టీచర్లకు శక్తియాప్ డౌన్‌లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేయించి దాని గురించి పూర్తిగా వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పెండింగ్ కరువు భత్యాలను తక్షణమే చెల్లించాలి

- ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి



**కర్నూలు విద్య, అక్టోబర్ 18, ప్రభాతవార్తః** రాష్ ్టంలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ కరువు భత్యాలను తక్షణమే చెల్లించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు జిల్లా ప్రధాన కార్యదర్శి టీకే జనార్ధన్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు కరువు భత్యాలను, రూ.30 వేల కోట్ల ఆర్థిక బకాయిలు చెల్లించకపోవడం, పీఆర్సీ కమిషన్ నియమించకపోవడం, మధ్యంతర భృతి చెల్లించకపోవడం పట్ల వారు అవేదన వ్యక్తం చేశారు. ఈనెల 7న ఫ్యాప్టో ఆధ్వర్యంలో 15 వేల మంది ఉపాధ్యాయులతో విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నాచేసినప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు 57 అనుసరించి 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పాత పెన్షన్‌విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం దేశవ్యాప్తంగా సీనియర్ ఉపాధ్యాయులు టెట్ పాస్ కావాలనే నిబంధనలను సవరించి 2010 ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. సుబ్బరాయుడు, శేఖర్, గోవింద్ నాయక్, దేవదాసు, హుస్సేన్‌మియా, మూర్తుజ వలి, ఎల్ల నాగరాజు, నారాయణ పాల్గొన్నారు.

## స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్రలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి



**పాములపాడు, అక్టోబర్ 18, ప్రభాతవార్తః** స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్రలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని మండల ప్రత్యేక అధికారి ఎంఎన్‌వి రాజు, ఎంపీడివో చంద్ర శేఖర్‌లు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాములపాడు మండల కేంద్రంలో విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛమైన గాలి, ఆరోగ ్యమైన జీవనం గడిపేందుకు ప్రతి చిన్నవిషయానికి మోటార్ సైకిళ్ళను వినియోగించకుండా సైకిళ్ళను వినియోగించాలని కాలుష్యం తగ్గించినట్లయితే మానవాళికి స్వచ్ఛమై ఆక్సిజన్ అందే అవకాశం ఉంటుందని చెట్లనుపెంచి ప్రతిఒక్కరు స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్రలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుభద్రమ్మ, ఈవోఆర్డీ సులోచన, ఏపీవో జయంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాలుష్యాన్ని నివారించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్, ఎంపీడివో భాగ్యలక్ష్మీ

**రుద్రవరం, అక్టోబర్ 18, ప్రభాతవార్తః**



కాలుష్యాన్ని నివారించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహశీల్దార్ దోని అల్ ఫ్రెడ్, ఎంపీడివో భాగ్యలక్ష్మీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వాయు కాలుష్య నివారన చర ్యలపై మండల పరిషత్ కారా ్యలయం నుండి అన్నిశాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈసందర ్భంగా ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాలుష్య నివారణకు ప్రతిఒక్కరు ముందడుగు వేయాలని మొక్కలు నాటాలని, స్లోగన్‌లు పలుకుతూ అమ్మవారిశాల నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కూడలిలో సమావేశం నిర్వహించ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలి ్పంచారు. ఈకార్యక్రమంలో మండల పర్యవేక్షణ అధికారి సుబ్రమణ్యం, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, పంచాయితీ ఇంచార్జ్ కార్యదర్శి రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు కోలా గురుమూర్తి, విఆర్వో సంజీవరెడ్డి మండల పరిషత్ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది, ఉపాధి, వెలుగు సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**హాలహర్వి, అక్టోబరు18, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ నాగరాజు అన్నారు. శనివారం మండలకేంద్రమైన హాలహర్విలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం లోపించడం వల్ల డెంగ్యూ, మలేరియా తదితర విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. కావునా ప్రజలు పరిసరల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా ఉండేందుకు చెత్తబుట్టలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల బండిలో వేయాలని సూచించారు. ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఓం ప్రకాష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## హిందువుల చైతన్యం సంఘటితంతో సాధ్యం.. కోనేరు



**నందవరం, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** సర్వ సభ్య సమాజంలో హిందువులను చైతన్యం చేయాలంటే ప్రతి ఒక్క వ్యక్తి నిర్మాణం తో పాటు సంఘటితంతో సాధ్య మవుతుందని ఎమ్మిగనూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్, వాస్తు శాస్త్రవేత్త కోనేరు నాగేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యాలయంలో నిర్వహించిన సత్సంగ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ముందుగా భరతమాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీల బేధం లేకుండా హిందూ సమాజం కోసం అందరం సంఘటితంగా పనిచేయాలన్నారు.. హిందువులు ఐక్యత క్రమశిక్షణతో కూడుకున్నదన్నారు. ప్రతి రోజు హిందూ యువకులు గ్రామ గ్రామాన గుడులలో, ప్రశాంతత ప్రదేశాలలో సమావేశం అవుతూ గ్రామంలో హిందు సంఘటితమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యకర్తలు ఇటీవల ఎమ్మిగనూరులో వినాయక నిమజ్జనం జరుగుతున్న తరుణంలో సిఐ శ్రీనివాసులు నిమజ్జనం నిర్వాహకులను బూటు కాళ్లతో తన్నడం పై ఇంతవరకు పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర నిరసనను వ్యక్తపరిచారు. ఇది కేవలం ఒక రాజకీయ అండతో జరుగుతున్న పని అని సిఐ శ్రీనివాసులు పై చర్యలు తీసుకునే వరకు ప్రతి ఒక్క హిందువు కలిసికట్టుగా శ్రమిద్దామని సీఐ పై చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించేది లేదన్నారు. హిందువులు సంఘటితం లేని కారణంగానే ఇటువంటి దౌర్జన్య సంఘటనలు అధికారులు చేయగలుగుతున్నారని అందుకు రాజకీయ నాయకులు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఇకనైనా ప్రతి ఒక్క హిందువు మేల్కొని సంఘే శక్తియే కలియుగ అన్న నినాదంతో హిందువులు కలిసి మెలిసి హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఆదోని జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ కసిరెడ్డి ఉపేంద్రరెడ్డి, పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు వేదాస్ ప్రత్యేక శ్రద్ధ..!

- ఫౌండేషన్ అధినేత సునీల్ కుమార్




**ఎమ్మిగనూరు క్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** సామాజిక సేవా రంగంలో మెరుగైన సేవలు అందిస్తున్న వేదాస్ నిరాశ్రయుల వసతి గృహము షెల్టర్-2 నిరాశ్రయులకు ఆశ్రమం కల్పించడంతో పాటు మానసిక వికలాంగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఫౌండేషన్ అధినేత సునీల్ కుమార్ తెలిపారు. ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం వారోత్సవాల సంధర్భంగా నిరాశ్రయులకు సంఘీబావం కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా అనాధలు, నిరాశ్రయులు, మానసిక వికలాంగులు, వృద్దులు రోడ్లపై నిత్యం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లు, సరైన దుస్తులు లేక దీన స్థితిలో తిరిగే ఇలాంటి వారికి సహాయం అందించేందుకు ఈ వసతి గృహల్లో నిరాశ్రయుల కోసం ఆహారం అందించడంతో పాటు, చికిత్స వరకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న సంస్థ వేదాస్ నిరాశ్రయ వసతి గృహము.పురపాలక సంస్థ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో నిరాశ్రయుల కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ఆర్టీసి కాంప్లెక్స్,దేవాలయాలు, వివిధ ప్రాంతాల్లో దీనస్థితిలో, మలమూత్రాలతో తడిసిపోయి తిరిగే ఇలాంటి వారి గురించి సమాచారం అందిన వెంటనే వేదాస్ నిరాశ్రయుల వసతి గృహము-షెల్టర్ 2 సిబ్బంది స్పందిస్తారు. వారికి అక్కడిక్కడే సపర్యలు చేసి, బట్టలు మార్చి చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుంటారు. వీరికి ప్రత్యేంగా మానసిక చికిత్సాలయంలో చికిత్సఅందించడంతో పాటు, ప్రముఖ సంస్థ వేదాస్ నిరాశ్రయుల వసతి గృహము ఫౌండేషన్ ద్వారా ప్రత్యేక మెడికేషన్ అందించి వారిని సాధారణ మనుషులుగా తీర్చిదిద్దుతున్నారు. కావున నిరాశ్రయ కేంద్రాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే చాలా మంది నిరాశ్రయులు వేదాస్ నిరాశ్రయములో చేరడం జరిగిందని తెలిపారు. అనంతరం నిరాశ్రయులతో కలసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో వేదాస్ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణలో ముందస్తు దీపావళి




**ఎమ్మిగనూరు క్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** స్థానిక నారాయణ పాఠశాలలో ఏజీఎం రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో బాణసంచా కాలుస్తూ లక్ష్మీదేవిని అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసంధర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ చీకటిలో వెలుగును నింపే దీపావళిని ప్రతి ఒక్కరూ ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకుంటారని, దేశంలో జరుపుకునే అతిపెద్ద పండుగలలో దీపావళి ఒకటని తెలియచేస్తూ బాణసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఓ.జాకీర్ హుస్సేన్, కో ఆర్డినేటర్ శ్రీహరి, డీన్ గిరి ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ లావణ్య, సౌజన్య పాల్గొని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు దీపావళి శుభాకాంక్షలు తెలియచేశారు.

## భక్తులకు ఇబ్బందులు కలిగించొద్దు..

- ఎస్ఐ శివాంజిల్



**మంత్రాలయం, అక్టోబరు18, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సమీపంలో ఎవరు కూడా భక్తులకు ఇబ్బందులు కలిగించొద్దని మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్ అన్నారు. శనివారం మఠం సమీపంలో భక్తులకు బొట్లు పెడతాం అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్న పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అలాగే భక్తులను యాచిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న సమాచారంతో వారిని హెచ్చరించారు. కావునా ఎవరైనా భక్తులకు ఇబ్బందులను కలిగిస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాజీ మహిళా ఎమ్మెల్యేపై దాడి చేయడం సిగ్గుచేటు

- వైసీపీ మండలాధ్యక్షుడు మల్లికార్జునయాదవ్



**మద్దికెర, అక్టోబరు18, ప్రభాతవార్త;** మాజీ మహిళా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిపై దాడి చేయడం సిగ్గుచేటని వైసీపీ మండలాధ్యక్షుడు మల్లికార్జున యాదవ్ అన్నారు. శనివారం ఆయన మండలకేంద్రమైన మద్దికెరలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మాజీ మహిళా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిపై దాడి చేయడం తగదన్నారు. మహిళా ఎమ్మెల్యేలకే కూటమి ప్రభుత్వంలో రక్షణ లేకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా అని ప్రశ్నించారు. జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అనిత, సర్పంచ్ సుహాసిని, మాజీ సర్పంచ్ శాంతన్న, బండారు అంజి, డీఎస్, కృష్ణ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణి

**నందికొట్కూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:**




మండల పరిధిలలోని కొణిదేల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా కారులకు న్యాయవాది కొంగర వెంకటేశ్వర్లు, మైన్ ్స ఓనర్ మళ్ళిపోగు చిట్టెన్న క్రీడా కారులకు దుస్తులు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు 1988-89 బ్యాచ్‌లో తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతు క్రీడలను ప్రోత్సాహించేందుకు దాదాపు రూ.20 వేలు విలువ చేసే క్రీడా దుస్తులు అందజేశామని, గతంలో తాము ఆటలాడుకోవాలంటే మనిషికి రూపాయి వేసి బాల్ కొని ఆడేవారమని గుర్తుచేశారు. నేడు అన్ని వసతులు ఉన్న విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపడంలేదని, కేవలం సెల్‌ఫోన్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని అలా కాకుండా ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడారంగానికి ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఇక్కడ మంచి అధ్యాపకులు ఉన్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి అభినంధించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయులుస్వామిదాస్ రవికుమార్, స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, గైడ్ కెప్టన్ సిల్వియారేచల్, ఉపాధ్యాయులలు దేవప్రకాష్, రఫిఅహ్మద్, ఆనందరావు, శేషన్న, లక్ష్మినారాయణ, డేవిడ్, జాన్సన్, పూర్వపు విద్యార్థులు శాలు, పుల్లయ్య, కె,నవీన్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలి

**ఆస్పరి, అక్టోబరు 18, ప్రభాతవార్త :**

గ్రామాల అభివృద్ధికి మండల అధికారులు సహకరించాలని ఎంపిపి సుంకర ఉమాదేవి అన్నారు. శనివారం స్ధానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు గ్రామలను అభివృద్ది వైపు తీసుకెళ్ళడం మనందరం భాధ్యతతో పని చేయాలన్నారు. అధికారులు గ్రామాలలో తిరిగితే పంచాయితీ అభివృద్ధి పట్ల మంచి అవగాహన కలుగుతుందన్నారు. గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక తయారి, పారదర్శక పరిపాలన, ప్రజా భాగస్వామ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాలలో ప్రాథమిక వసతులు పారిశుధ్యం, త్రాగునీరు, రహదారులు, విధ్యుత్ సమస్యలను పరిష్కారించాలన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతు గ్రామాలకు వెళ్ళేందుకు రహదారులు సక్రమంగా లేక పోవడంతో ప్రయాణికులు చాల ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. సీజినల్ వ్యాధుల పట్ల వైద్యులు గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గీతావాణి, డిప్యూటి తహసిల్దార్ దినేష్, ఈవోఆర్డీ విజయభాను, ఆర్ధబ్ల్యూఎస్, పి.ఆర్.ఏఈలు హానుమంతప్ప, వెంకటేశ్వర్లు, ఏవో నరేంద్రకుమార్, ఏపివో రామకృష్ణ, ఏపిఎం జనార్ధన్, వైస్ ఎంపిపి లింగమ్మ, సర్పంచులు, తోయజాక్షప్ప, ఆంజినయ్య, శంకరమ్మ, విజయలక్ష్మి, పంచాయితీ కార్యదర్శిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూడు నగరాలను అభివృద్ధి పథములో నడిపిస్తా

**: 75లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**నంద్యాల, అక్టోబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి :**
నంద్యాల పట్టణంలోని నందమూరినగరు, వైయస్‌నగరు,అటో నగరులను అభివృద్ధి పథములో నడిపిస్తానని రాష్ట్ర న్యాయ,ముస్లీం మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. శనివారము నంద్యాల పట్టణంలోని నందమూరి నగరు, వైయస్‌నగరు, అటోనగరులో రూ 75లక్షలు చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి భూమి చేశారు. ఈ సందర్బముగా మూడు కాలనీల్లో మంత్రికి ఘన స్వాగతము పలికారు. మంత్రి మాట్లాడుతూ ఇక్కడ దీర్గ కాలంగా సమస్యలతో ప్రజలు సతమత



మౌతున్నారని వారి సమస్యలకు పరిస్కారము చూపేందుకే ఈ నిదులు మంజూరు చేయించామని చెప్పారుఈ నిదులతో సిసిరోడ్లు ఇతర రోడ్ల నిర్మాణము చేస్తామన్నారు. కుందూనది నందమూరి నగరులోని పెట్రోలు బంకు వరకు ప్యాచ్ వర్కులకు 20లక్షలతో నిర్మిస్తున్నామని చెప్పారు.జ అలాగే వైయస్ నగరులో మెరుగైన రవానా సౌకర్యాము కల్పించేందుకు రూ 15లక్షలతో సిసిరోడ్లు చేపట్టుతున్నామని చెప్పారు. అలాగే అటో నరుగలో రూ 40లక్షలతో గ్రావెల్‌రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. మొత్తం రూ 75లక్షలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అయన చెప్పారు. ఈకార్యక్ర మంలో తాడికొండ బగ్గరాముడు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడాలి..వాయు కాలుష్యాన్ని తగ్గించాలి

**: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్.సిరి**

**కర్నూలు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**
పర్యావరణానికి హాని కలిగించే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం భాగంగా నగరంలోని ఏ క్యాంప్ మున్సిపల్ పార్కులో జిల్లా కలెక్టర్ మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాయు కాలుష్యం మానవ ఆరోగ్యంపై, పర్యావరణ సమతుల్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం "క్లీన్ ఎయిర్" (స్వచ్ఛమైన గాలి) అనే థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర వారోత్స వాన్ని నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి పౌరుడు చెట్లు నాటాలని ఆమె పిలుపునిచ్చారు. పరిశ్రమల నుండి వెలువడే వాయువులు, వాహనాల పొగలు, వ్యర్థాలను కాల్చడం వంటి చర్యలు వాయు కాలుష్యానికి ప్రధాన కారణాలని పేర్కొంటూ, వీటిని తగ్గించే దిశగా కృషి చేయాలని సూచించారు. అలాగే, సమీప ప్రదేశాలకు వెళ్ళడానికి నడక లేదా సైక్లింగ్ అలవాటు చేసుకోవాలని ప్రజలకు



సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఇన్‌చార్జ్ ఎస్.ఈ. శేష సాయి తదితర అధికారులు పాల్గొన్నారు.

# దీపావళి సందర్భంగా.. పి జి ఆర్ ఎస్ రద్దు

**కర్నూలు ,అక్టోబర్ 18, ప్రభాతవార్త :**
అక్టోబర్ 20వ తేదీన సోమవారం దీపావళి పండుగ ఉన్నందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. దీపావళి పండుగ సందర్భంగా సోమవారం 20వ తారీకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం రద్దయిందని, ప్రజలు ఈ విషయం గమనించగలరని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# టీటీడీ డైరీలు, క్యాలెండర్లు విక్రయానికి సిద్ధం

**: కర్నూలు కళ్యాణ మండపం మేనేజర్ రామ్మోహన్ రెడ్డి**

**కర్నూలు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**
ఎంతో జనాధరణ పొందిన తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పంచాంగం, క్యాలెండర్లు, డైరీలు ఇప్పుడు కర్నూలు నగర ప్రజల కోసం అందుబాటులోకి వచ్చాయి. కర్నూలు నగరంలోని సి.క్యాంప్ ప్రాంతంలో ఉన్న తితిదే కళ్యాణ మండపానికి వీటిని చేరవేసినట్లు మేనేజర్ సి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రజల సౌకర్యార్థం తగినన్ని డైరీలు, క్యాలెండర్లు అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. ధరలు ఈ విధంగా ఉన్నాయి పెద్ద డైరీ రూ.150, చిన్న డైరీ రూ.120, 12 సీట్స్ క్యాలెండర్ రూ.130, తెలుగు పంచాంగ క్యాలెండర్ రూ.30, టేబుల్ క్యాలెండర్ రూ.75, శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటంతో క్యాలెండర్ రూ.20, స్వామి అమ్మవారు కలిసి ఉన్న క్యాలెండర్ రూ.15, ఆరు షీట్స్ ఉన్న డిజిటల్ క్యాలెండర్ రూ.450. విక్రయం పూర్తిగా క్యాష్ బేసిస్ పైనే జరగనుందని రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

# ఒకటవ పోలీసులా మజాకా..!

**: గంట వ్యవదిలో 5లక్షల విలువ చేసే సోమ్మురికవరి**

**నంద్యాల, అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి :**



నంద్యాల ఒకటవ పోలీసు స్టేషన్ పరిదిలో షేక్ రహిమానన తన కుటుంబంతో కలిసి అక్టోబరు 17 తేది సాయంత్రము6.30నిమిషాల సమయంలోనడిగ్గ నుంచి అర్టిసి బస్ స్టాండు వద్ద అటోలో ప్రయానించారు. బస్ స్టాండు వద దిగిన తర్వాత బార్యకు చెందిన హ్యాండ్ బ్యాగును అటో మరిచి పోయిరనట్లు గుర్తించారు. ఈ బ్యాగులో8తులాలబంగారు నెక్లిస్ తులంమాటీలు మొత్తం 8తులాల బంగారు నగుల ఉన్నాట్లు రమామాన్ వెంటనే వన్‌టౌన్‌పోలీసులకు పిర్యాదు చేశారు.సిసి కెమెరా ద్వారా అటో గుర్తించి పిర్యాదుఅందిన వెంటనే నంద్యాల ఒకటవ పట్టణ సిఐ సుదాకరరెడ్డి నేతృత్వంలో క్రైమ్ టీమ్ అప్రమత్తమై అర్టిసి బస్టాండ్ స్టాండ్‌లోని సిసికెమెరాల ఫుటేజ్‌ని పిరిశీలించి రహామాన్ ప్రయానించినఅటోను గుర్తించి అది విశ్వనగరుకు చెందిని మాబువుశేన్ అటోగా గుర్తించి గంట వ్యవదిలో బంగారు నగరురనికవరీ చేసి బాదితునికి అప్పగించారు.ఇటీవల కాలంలో ఇలాంటి సంఘటన జరుగగా సిఐ సుదాకరరెడ్డి సారథ్యలో చాకచక్యముగా వ్యవహరించి క్షేదించారు. దీనితో నంద్యాల సిఐ సుదాకరరెడ్డినిశబాస్ శబాస్ పట్టణ ప్రజల్లో ప్రసంశలతో ముంచెత్తుతున్నారు.

# నందీశ్వరునికి ప్రదోషకాల పూజలు



**మహానంది, అక్టోబర్ 18, ప్రభతవార్తః**
మహానంది క్షేత్రంలో వెలసిన నందీశ్వరుడికి ప్రదోషకాలంలో అభిషేకం, అర్చన పూజలు ఆలయ అధికారులచే వేదపండితులు వైభవంగా నిర్వహించారు. శనివారం ఆశ్వయుజ బహుళ త్రయోదశి, మహాప్రదోషం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ముందుగా వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, అర్చకులు రాజమాణిక్య శర్మలు వేదమంత్రాలతో పీఠార్చన, గణపతిపూజ, పుణ్యాహవాచనం, అంగపూజ, ద్రవ్యపూజల అనంతరం పంచామృతంతో పాటు వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

**- ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి**

**ఆలూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఎక్కడ చూచిన దాడులు జరగుతున్నాయని. ఒక మాజీ ఎమ్మెల్యే పైనే దాడులకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ఆంధోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు పత్తికొండ నియోజకవర్గంలోని కిష్ణగిరి మండలం చిట్యాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రభుత్వం అనుసరిస్తున్న మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ ఆదేశాల మేరకు కోటి సంతకాలు సేకరణకు వెళుతున్న సమయంలో టిడిపి అల్లరి మూకలు ఆమెపై దాడికి పాల్పడడం, ఎంపిపి కారు ధ్వంసం చేయడం చాల ధారుణమన్నారు. రోజురోజుకు రెడ్‌బుక్ ఆరాచకాలు పెట్రేగి పోతున్నాయని ఇలాంటి ఆరాచకాలు ఇలాగే కొనాసాగుతునే ఉంటే ప్రజలే తగిబుద్ది చెబుతారని ఆయన తెలిపారు. ప్రజలు పరిపాలన చేయమని అధికారం ఇస్తే కూటమి ప్రభుత్వ ఆరాచకాలకు పాల్పడుతున్నదని ఆయన తెలిపారు.

# హమాలీలతో నాకు ప్రత్యేక అనుబంధం : బీసీ రాజారెడ్డి

**: కీ.శే.బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం హమాలీలకు ఉచితంగా దుస్తులు పంపిణి చేసిన బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లె, అక్టోబర్ 18, ప్రభాతవార్తః**
బనగానపల్లె పట్టణంలోని హామాలీలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉదని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. కీ.శే.బీసీ గు ర్రెడ్డి జ్ఞాపకార్థం శనివారం హామాలీలకు ఉచితంగా దుస్తులు పంపిణి చేశారు.ఈ సందర ్బంగా బీసీ గుర్రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి బీసీ గుర్రెడ్డి 1993లో మరణించడం జరిగిందని అప్పటి నుండి ఆయన పేరు మీద ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే 1994 నుంచి ప్రతి సంవత ్సరం పేదలకు, విద్యార్థులకు తదితరులకు దుస్తులు పంపిణి చేస్తున్నామన్నారు. ఈఏడాది 70 మంది హామాలీలకు రూ.60 వేలు విలువచేసే దుస్తులు పంపిణి చేస్తున్నామన్నారు. 1994 నుంచి నేటి వరకు 38 ఏళ్ళగా దుస్తుల పంపిణి కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 1986 నుంచి హామాలిలతో నాకు మంచి అనుబంధం ఉందని వారి కష్టం విలువ తనకు తెలుసన్నారు. అప్పట్లో తనకు సంబంధించిన రాజా అండ్ కో సంస్థలో ఎంతో మంది హమాలీలు పనిచేసేవారని గుర్తుచేసుకున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా హామాలీలు శ్రమిస్తుంటారన్నారని వారి శ్రమను గుర్తించాల్సి న అవసరం ఉందన్నారు. ప్రతిఒక్కరు తల్లిదండ్రులను ప్రేమించాల్సి న అవసరం ఉందన్నారు. తల్లిదండ్రుల తరువాతే గురువు దైవం అన్నారని తల్లిదండ్రుల పేరుమీద సేవా కార్యక్రమాలుచేయడం తనకు ఎంతో సంతృప్తి ఇస్తుందన్నారు. జీవితం అనే సాగరంలో ఎన్నో తప్పొప్పులు చేస్తుంటామని పిల్లలు ఎన్ని తప్పులు చేసినా వెనకేసుకురావడం తల్లిదండ్రుల నిదర్శనం అన్నారు. ప్రజల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. డా.విజయ్‌కుమార్ మాట్లాడుతూ కీ.శే. గుర్రెడ్డి క్రమశిక్షణకు నిక్కచితనానికి మారుపేరు అన్నారు. గుర్రెడ్డి గారితో తనకు ఎంతో స్నేహసంబంధాలు వుండేవని ఆయన ఎప్పుడు పేద ప్రజలకు ఎదో సహాయం చేయాలని తలంచేవారన్నారు. బీసీ గుర్రెడ్డి కలలను ఆశయాలను ఆయన కుమారుడు బీసీ రాజారెడ్డి నెరవేర్చడం ఆనందకరం అన్నారు. తనకు బీసీ కుటుంబంతో 40 సంవత ్సరాల అనుబంధం ఉందన్నారు. 32 ఏళ్ళ క్రితం బీసీ గుర్రెడ్డి మృతి చెందారని అప్పటి నుండి నేటి వరకు బీసీ రాజారెడ్డి తండ్రిపేరు మీద ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. బనగానపల్లె పట్టణంలో నీటి కొరత తీర్చిన ఘనత బీసీ రాజారెడ్డిదే అన్నారు. బీసీ గుర్రెడ్డి పెద్ద కుమారు బీసీ బాల తిమ్మారెడ్డి సైతం వారి కుటుంబానికి దిక్సూచిలా ఉంటూ సలహాలు ఇస్తుండేవారన్నారు. భవిష్యత్తుతో నిరుపేదల కోసం బీసీ రాజారెడ్డి మరిని ్న సేవా కార్యక్రమాలు చేపట్టాలని డా.విజయ్‌కుమార్ సూచించారు. రిటైర్డు హెచ్‌ఎం ఐఎన్ పక్కీరారెడ్డి మాట్లాడుతూ గుర్రెడ్డి అన్నతో తనకు మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉండేదన్నారు. ఆయన కుమారులు కూడ కుటుంబ పెద్దగా భావిస్తు సలహాలు సూచనలు తీసుకుంటు ఉంటారన్నారు. తల్లిదండ్రుల పేరు మీద బీసీ రాజారెడ్డి ఎన్నోసేవా కార్య క్రమాలు చేస్తుంటారని నిత్యం అలోచిస్తుంటారన్నారు.

# మోదీ శ్రీశైలం పర్యటన విజయవంతం

**: అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే బుడ్డా పకడ్బంది ఏర్పాట్లు**
**: అధికారులను అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు**

**ఆత్మకూరు అక్టోబర్18 ప్రభాతవార్త:**
ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం పర్యటన విజయవంతం అవ్వడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కనివిని ఎరుగని రీతిలో దాదాపు ఐదు దశాబ్దాల తర్వాత ఒక ప్రధాని శ్రీశైలం క్షేత్రానికి రావడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ సునీల్ షెరాన్ ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్ ల సమిష్టి కృషితో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా దిగ్విజయంగా సాగింది. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం నుంచి తరలివచ్చిన 8వేల మంది ప్రజలు సంప్రదా వస్త్రధారణతో ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికారు. ప్రజల ప్రేమకు మోదీ సైతం కరిగిపోయాయి. మోడీ శ్రీశైలం పర్యటనతో సామాజిక మాధ్యమాల్లో ప్రపంచ వ్యాప్తంగా శ్రీశైలం క్షేత్రం పేరు మారుమ్రోగింది. ప్రధాని మోడీ పర్యటన విజయవంతం కు కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు నాయుడు టెలికాన్ఫ రెన్స్ ద్వారా అభినందించారు. మోడీ పర్యటనతో శ్రీశైలం టెంపుల్ కారిడార్ ఏర్పాటుకు పునాదిపడుతుందని, 2వేల హెక్టార్ల అటవీ భూ సేకరణకు మార్గం సుగమం అవుతుందని, దోర్నాల శ్రీశైలం, ఆత్మకూరు దోర్నాల జాతీయ రహదారుల విస్తీర్ణానికి ఆమోదం లభిస్తుందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. టెంపుల్ కారిడార్ ఏర్పాటులో భాగంగానే రాష్ట్రంలోని ఏకైక సరస్వతి క్షేత్రాన్ని సైతం శ్రీశైలం ఆలయ పరిధిలోకి తెచ్చినట్లు తెలుస్తుంది. అంతేకాక మరిన్ని ఆలయాలను కలిసి ఒక సర్క్యూట్ గా ఏర్పాటు చేసి శ్రీశైలంతో పాటు ఆయా క్షేత్రాల్లో భక్తులకు ఆధ్యాత్మిక సౌకర్యాలు, వసతి గృహాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేపట్టనున్నారు. ఇది ఏమైనా శ్రీశైలం ను



ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సందర్శించిన మొదటి వారిగా నిలుస్తే.. ఆ తరువాత ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావులు సందర్శించి దర్శించుకోగా.. శ్రీశైలాన్ని దర్శించిన నాలుగవ ప్రధానిగా నరేంద్ర మోదీ నిలవడమే కాకుండా క్షేత్ర అభివృద్ధికి బాటలు వేసిన ప్రధానిగా చరిత్రలో నిలువనున్నారు. సీఎం చంద్రబాబు కృషి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆకాంక్ష తో క్షేత్ర అభివృద్ధికి బాటలు పడ్డాయని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు


# మహిళల భద్రత కోసం,, శక్తి యాప్




**ప్యాపిలి అక్టోబరు 18ప్రభాతవార్త:**
మహిళల భద్రత కోసం శక్తి యాప్ ఉపయోగ పడుతుందని బనగానపల్లె సీఐ గౌతమీ అన్నారు. ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శక్తి యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు తక్షణ సహాయం కోసం ఎస్ఓఎస్ సందేశం పంపవచ్చనీ పేర్కొన్నారు. యాప్‌లో ఒకే క్లిక్‌తో లేదా ఫోన్‌ను షేక్ చేయడం ద్వారా పోలీసులకు, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు హెచ్చరిక పంపవచ్చని తెలిపారు. జీపీఎస్ లొకేషన్‌తో పాటు పది సెకన్ల వీడియో, ఆడియోను ఆటోమేటిక్‌గా రికార్డ్ చేస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాల గురించిన సమాచారం తెలిసినా తక్షణమే స్పందించి పోలీసులకు తెలపాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్యాపిలి సీఐ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో బాధ్యతగల పౌరులుగా వ్యవహరించి, నేరరహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఎస్సై మమత మాట్లాడుతూ మహిళలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో యాప్‌లోని "సేఫ్ ట్రావెల్" ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అందులో "న్యూ ట్రాక్ రిక్వెస్ట్"లోకి వెళ్లి బయల్దేరిన ప్రాంతం, గమ్యస్థానం వివరాలు, వెళ్తున్న వాహనం నంబరు తదితరాలు ఎంటర్ చేయాలని కోరారు. వాహనాన్ని, అది వెళ్లే మార్గాన్ని పోలీసు కంట్రోల్ రూం నుంచి గమనించి వాహనం నిర్దేశిత మార్గంలో కాకుండ వేరే మార్గంలో వెళ్తుంటే, వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి కాపాడతారని తెలిపారు. ప్యాపిలి ఎస్సై మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి మహిళ స్మార్ట్‌ఫోన్‌లో శక్తి యాప్ ఉండాలని, దానిని డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా పోలీసుల రక్షణ వలయంలోకి వస్తారని భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితుల్లో కూడా, యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ నొక్కడం ద్వారా లేదా డయల్ 112కు కాల్ చేయడం ద్వారా నిమిషాల్లో పోలీసు సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, నవీనపాటి,గ్రామ సచివాలయ మహిళా పోలీసులు తులసమ్మ, కాత్యాయిని, పరిమళ, మల్లిక, శ్రీలక్ష్మి, మమత, వర్షిణి, త్రివేణి, అధ్యాపకులు ఓబులేసు, మద్దిలేటి, వెంకటరమణ, ముస్తాక్, శంకరయ్య, వెంకటేశ్వర్లు, మురళి తదితరులు పాల్గొన్నారు...

# మాజీ ఎమ్మెల్యే..కాన్వాయ్‌పై దాడి.. హేయమైన చర్య

**వెల్దుర్తి, అక్టోబర్18, ప్రభాతవార్త**
పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కాన్వాయ్‌పై దాడి హేయమైన చర్య అని వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి,మాజీ జడ్పీటిసి దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి అన్నారు.స్థానిక వైకాపా కార్యాలయంలో శనివారం ఆయన రాష్ట్ర,జిల్లా,మండల కమిటీ వైకాపా నాయకులు,కార్యకర ్తలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో నిరుపేదలకు విద్య, వైద్యం అందాలనే 17 మెడికల్ కాలేజీలు నిర్మాణాలకు పూనుకున్నారు.అయితే 5 కళాశాలలు పూర్తి కాగా మిగతావి పనులు జరుగుతున్నాయన్నారు.నిర్మాణం పూర్తయ్యేందుకు నిధులు విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం పిపిపికి అప్పగించడాన్ని వైఎస్



జగన్‌మోహన్‌రెడ్డి తప్పు పట్టారు.మెడికల్ కాలేజీల నిర్మాణాలను పిపిపికి ఇవ్వకూడదని కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర మంతా నిర్వహించాలని పార్టీ ప్రజాప్రతినిధులకు,మాజీ ఎమ్మెల్యేలు, నాయకులకుపిలుపునిచ్చారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పత్తికొండ నియోజకవర్గంలోని క్రిష్ణగిరి మండలం కోయిలకొండలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముగించుకొని చిట్యాలకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేమ్మ నిన్నటి దినం శుక్రవారం బయలుదేరితో ఆమె కాన్వాయ్ చిటా ్యలలోకి రాగానే గ్రామంలోని రానివ్వమని మీరు రావద్దంటూ తెదేపా నాయకులు అడ్డ ుకోవడం,రాళ్లదాడి చేయడం,కర్రలతో క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి వాహనం అద్దాలను పగులగొట్టారన్నారు.మీరు భయపడిస్తే భయపడేవాళ్లు ఎవరు లేరన్నారు. ప్రజాస్వామ్య దేశమని ఎవరైనా ఎక్కడికైనా వెళ్లవచ్చని రావద్దని అనే హక్కు లేదన్నారు.ఒక మహిళ మాజీ ఎమ్మెల్యేను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు.ఆమె పర్యటన వివరాలను ముందుగానే పోలీసులకు తెలిపిందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి,మాజీ జడ్పీటిసి దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి ,వైకాపా రాష్ట్ర,జిల్లా,మండల కమిటీ నాయకులు సూదేపల్లి శరభారెడ్డి,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, పేరేముల రాధాక్రిష్ణారెడ్డి,అల్లుగుండు శ్రీరాంరెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి,విక్రమసింహారెడ్డి,రామళ్లకోట శ్రీనివాసులు, యల్లస్వామి, రాజు, శేఖర్‌చౌదరి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధికి.. కూటమి ప్రభుత్వం పెద్ద పీఠ

**: ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు అక్టోబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి ;**
రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళాసాధికారత కేంద్రం లో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతులకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి నిపుణులుగా తీర్చిద్దిదాలన్న సంకల్పంతో 2015లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి అనేక మంది యువతకు శిక్షణ ఇస్తే, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపి ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ను నిర్వీర్యం చేయడమే కాకుండా, నైపుణ్యాభివృద్ధి సంస్థలో భారీ కుంభకోణం జరిగిందంటూ తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబు ను అరెస్ట్ చేశారన్నారు...అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా యువతి యువకులకు ఉచిత శిక్షణలు ఇస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపిస్తున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎన్.టీ.ఆర్ మహిళా నైపుణ్యాభివృద్ధి మరియు సాధికారత కేంద్రం జిల్లా మేనేజర్ అంజనీ భూషణ్, టీడీపీ బీ.సీ కన్వీనర్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు...

# సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు కల్పించాలి

**: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



**కర్నూలు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**
జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులు ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో సాంఘిక, బీసీ, మైనార్టీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు పౌష్టికాహారం, సరైన గదులు, బాత్రూములు, టాయిలెట్లు, శుభ్రమైన వాతావరణం వంటి ప్రాథమిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. నీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని, వసతి గృహాలకు నిరంతర కరెంటు, తాగునీటి సదుపాయాలు కల్పించాలన్నారు. నీటి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లను ఆదేశించారు. రాత్రి వేళల్లో వసతి గృహాల పరిసరాలలో సరిపడా లైటింగ్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు పిచ్చి మొక్కలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహాల మరమ్మతులు, కొత్త నిర్మాణాలు అవసరమైతే వాటిని సొంత శాఖలతోపాటు సిఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా కూడా చేపట్టేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రాధిక, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సబీహా పర్వీన్, డీఈవో శామ్యూల్ పాల్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ అమల, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ కోఆర్డినేటర్ పుష్పరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# దేవనకొండ తహసీల్దార్ రామాంజనేయులు సస్పెండ్

**దేవనకొండ,అక్టోబరు18, ప్రభాతవార్త;**
దేవనకొండ తహసీల్దార్ రామాంజనేయులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. 2024 సంవత్స రంలో చిత్తూరు జిల్లా సత్యవేడు తహసీల్దార్‌గా పనిచేసిన కాలంలో తహసీల్దార్ రామాంజనేయులు 300 ఎకరాల అటవీ భూమిని తమిళనాడు రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులకు పట్టాలు మంజూరు చేసిన ఆరోపనలు రావడంతో తహసీల్దార్‌తో పాటు ఆరు మందిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసి చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. దేవనకొండ తహసీల్దార్‌గా ఉన్న రామాంజనేయులు సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో తుగ్గలి మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సుదర్శనం దేవనకొండ మండలానికి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

**దేవనకొండ తహసీల్దార్‌గా సుదర్శన్ :**
దేవనకొండ మండల నూతన తహసీల్దార్‌గా తుగ్గలి మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసుత ్న సుదర్శన్‌కు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ రామాంజనేయులు చిత్తూరు జిల్లా సత్యవేడు మండలంలో 300 ఎకరాల అటవీ భూములకు అక్రమంగా పట్టాలు ఇచ్చారని ఆరోపణలు రావడంతో సస్పెన్షన్‌కు గురయ్యారు. దీంతో ఆయన స్థానంలో డిప్యూటీ తహసీల్దార్ సుదర్శన్ ఎఫ్ఏసీగా ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ డీటీ అమీనాబేగం, ఆర్ఐ విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, వీఆర్వోలు సూర్యుడు, రాజన్న, సుంకన్న, సిబ్బంది తదితరులు నూతన తహసీల్దార్‌ను సన్మానించారు.

